బీఆర్ఎస్ అధినేత కేఈఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కోరుకంటి చందర్

ఆరోగ్య ప్రదాత కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- సింగరేణి మెడికల్ కాలేజీలో 95శాతం ఉత్తీర్ణతపై హర్షం
- 'ఖని' చౌరస్తాలో బీఆర్ఎస్ అధినేత చిత్రపటానికి పాలాభిషేకం

గోదావరిఖని, సెప్టెంబర్ 25: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య ప్రదాత అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కొనియాడారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో సింగరేణి మెడికల్ కళాశాల విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం గోదావరిఖని చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో సరైన చికిత్స అం దక అనారోగ్యంతో హైదరాబాద్‌కు వెళ్తూ మార్గం మధ్యలో అనేక మంది మృతిచెందిన ఘటనలు చూశామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక.. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ఒప్పించి రామగుండంకు మెడికల్ కళాశాల మంజూరు చేయించామని గుర్తు చేశారు. విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషకరమన్నారు. ఇక్కడ కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, ఐయిత శివకుమార్, బాదె అంజలి, దేవి, గాధం విజ యం, నాయకులు మురళీధర్‌రావు, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, చల్లగురుల మొగిలి, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఆడప శ్రీనివాస్, ఇంజపురి నవీన్, జహిద్‌పాషా, యాసర్ల తిమోతి, కౌటం బాబు, జడ్సన్, తదితరులు ఉన్నారు.

మంథని సామాజిక వైద్యశాల

వదలని వైరల్ ఫీవర్లు

మంథని, సెప్టెంబర్ 24: వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో ప్రబలిన విష జ్వరాలు ఇంకా వదలడం లేదు. దాదాపు 3 నెలలుగా ప్రజలు విష జ్వరాలతో సతమవుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జ్వరపీడితులు 10 రోజులకు పైగా ఇబ్బందులు పడుతున్నారు. కాళ్లు, చేతులు, కీళ్ల నొప్పులతో అవస్థలు పడుతున్నారు. కుటుంబంలో ఒకరికి జ్వరం సోకగానే మిగతా వారందరికీ వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. చికున్‌గున్యా తరహాలో జ్వరాలు ప్రబలుతుండంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పల్లెల్లో వైద్య సేవలు సక్రమంగా లేని ప్రజలు పట్టణాలకు వెళ్లి చికిత్స పొందుతున్నారు. మంథని పట్టణంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో జ్వరాల బారిన పడ్డారు. మంథని ప్రభుత్వ దవాఖానతో పాటు ప్రైవేట్ వైద్యశాలలు, ఆర్ఎంపీ క్లీనిక్‌లు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి.

రెండు నెలల్లో 14వేలకు పైగా

మూడు నెలలుగా వైరల్ ఫీవర్లు విజృంభిస్తుండగా ఆగస్టు నుంచి ఇప్పటి వరకు 14,065 మందికి పైగా మంథని ప్రభుత్వ దవాఖానలో వైద్య సేవలు పొందారు. ఆగస్టు నుంచి ఈనెల 24 వరకు 14,065 మంది ఓపీ సేవలు, 926 మంది ఆడ్మిట్ అయి చికిత్స పొందారు.

ప్రజలు ఆందోళన చెందవద్దు

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా జ్వరాలు ప్రబలుతున్నాయి. దీనికి ప్రజలు ఆందోళన చెందవద్దు. వైద్యుల సూచనలు పాటిస్తూ చికిత్స తీసుకొని మందులు వాడాలి. నీటిని ఎక్కువగా తీసుకుంటే కాళ్లు, చేతుల నొప్పులు ఒకటి లేదా రెండు నెలల్లో తగ్గిపోతాయి. మంథనిలోని సామాజిక వైద్యశాలలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మంథని ప్రభుత్వ దవాఖాన

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

విద్యార్థులు శుభ్రత పాటించాలి

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 24 : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హీ సేవా-2024లో భాగంగా పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులకు మెమొంటో, ప్రశంసపత్రాలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి, సెప్టెంబర్25: పట్టణంలో జరుగుతున్న, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు.ఎజెండా అంశాలు, ప్రత్యేక అంశాలు, వార్డుల్లో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఎజెండాలోని అంశాలపై పాలక వర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని కమిషనర్ వెంకటేశ్ తెలిపారు. వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మొబిన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI.
O.S.No. 74/2024
Between:
Gaddam @ Vollala Soumya, ...Plaintiff
AND
The Tahasildar, Ramagiri Mandal & another ...Defendants.
To,
All Concerned
NOTICE
Whereas the above named Plaintiff have filed A suit for declaration, declaring the plaintiff is the absolute owner and possessor of the Agriculture lands in Sy.No. 200/D. Adm Ac. 0.21 gts and allotted house plot No. 90 adm150 Sq.Yds in Sy.No. 58,59,82 & 88 adm no. 2-232 in for the acquired house (a acquired house Sy.No. 243/A adm Ac. 242 Sq.yds situated at Ladnapur village) of deceased Gaddam Bhumaiah.
That the said case is posted on 22-10-2024 for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hereby directed to appear the said court along with documents to claim your defense if any Otherwise the matter will be decided ex-parte against you.
" By Order of the Court "
Sd/- **KVLN Hari Babu & B. ANJANEYULU,** Advocates
Manthani. Cell: 9014222255

కమిషనరేట్‌లో పోలీస్ డ్యూటీ మీట్

కమిషనరేట్‌లో డాగ్ స్క్వాడ్ పోటీ

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 25: పోలీస్ చట్టాల అమలు, అంతర్గత భద్రత, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం, విచారణపై సామర్థ్యాలను మెరుగుపరుచుకోనేందుకు రాష్ట్రంలో మొదటిసారిగా ప్రవేశపెట్టిన తెలంగాణ స్టేట్ పోలీసు డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని రామగుండం పోలీసు కమిషనరేట్‌లో బుధవారం నిర్వహించారు. రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ హాజరయ్యారు. కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని అధికారులకు, సిబ్బందికి పలు పోటీలు ఏర్పాటు చేశారు. ఫారెన్సిక్ సైన్స్, నేర విచారణ, క్రిమినల్ లా, రాత పరీక్ష, మెడికో లీగల్ పరీక్ష, ఫింగర్ ప్రింట్ సైన్స్, డాగ్ స్క్వాడ్ పోటీ తదితర కార్యక్రమాలు చేపట్టారు. ప్రతిభ చూపిన వారిని వచ్చే నెల 4న కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు ఎంపిక చేయనున్నారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, సీసీఎస్ ఏసీపీ వెంకటస్వామి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సురేంద్ర, ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, సంపత్, మల్లేశం, శ్రీనివాస్‌లు, బీడీటీమ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది ఉన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ కోరారు. రాజీమార్గం రాజమార్గమని పేర్కొన్నారు. రాజీపడదగిన కేసులపై పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్‌తో రాజీపడేలా అవగాహన కల్పించాలని సీపీ సూచించారు.

అందుబాటులోకి మరిన్ని వైద్యసేవలు

- ఎమ్మెల్యే విజయరమణారావు
- పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 150 పడకల పెంపునకు శ్రీకారం

వైద్య పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్25: పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు వైద్యసేవలను వినియోగించుకోవా లని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్, పిల్లల వైద్య విభాగం, కంటి చికిత్స విభాగం, డెంటల్ విభాగంలో అవసరమైన పరికరాలు, ఏసీ అద్దె గదులను కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బాలింతల కోసం అతి తక్కువ ధరలకు అద్దె గదులను ప్రారంభించామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 150 పడకల పెంపునకు శ్రీకారం చుట్టామని, త్వరలోనే పనులు మొదలవుతాయని వెల్లడించారు. అనంతరం డాక్టర్లు నర్సులు, సిబ్బంది కలిసి ఎమ్మెల్యే, కలెక్టర్‌ను సత్కరించారు. ఇక్కడ జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్, డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంవో రవీందర్, డాక్టర్లు మందల వాసుదేవారెడ్డి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

కెపాసిటర్లతో నాణ్యమైన విద్యుత్

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 25: రైతులు తమ పంట పొలాలకు నాణ్యమైన విద్యుత్ కోసం వ్యవసాయ మోటార్లకు అవసరమైన కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఈ బొంకూరి సుదర్శన్ అన్నారు. పెద్దకల్వలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని ఎస్ఈ బుధవారం చేసి ప్రారంభించారు. రైతులకు వ్యవసాయ పంపుసెట్ల ద్వారా కరెంటును ఎలా వాడుకుంటే లాభాలుంటాయనే విషయంపై వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారెంగుల శ్రీనివాస్, నాయకులు నర్ర అంజయ్య యాదవ్, అబ్దుల్ రహీమ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ఆటంకం

కోల్‌సిటీ, సెప్టెంబర్ 25: రామగుండం నగర పాలక సంస్థలో తాగునీటి సరఫరాకు బుధవారం ఆటంకం ఏర్పడింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా చేసే తాగునీటి పైపులైను వాల్వ్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో అంతరాయం కలిగిందని కార్పొరేషన్ అధికారి జమీల్ తెలిపారు. దీంతో ఆయా డివిజన్లలో తాగునీటి కోసం ప్రజలు రోజంతా నిరీక్షించాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా, చిన్నపాటి సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు కార్పొరేషన్‌లో రోజంతా సమయం పడుతుండడం గమనార్హం. ఒక వేళ గురువారం కూడా సమస్య పరిష్కారం కాకపోతే నగర ప్రజలు తాగునీటి గోస పడే అవకాశాలు ఉన్నాయి. బల్దియాలో అధికారుల ముందు చూపు లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది.

విద్యార్థులకు అవగాహన

మంథని రూరల్, సెప్టెంబర్ 25: గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో షీటీం, ఆన్‌లైన్ మోసాలపై బుధవారం అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యురాలు స్నేహలత మహిళల షీటీంల పని తీరుపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే విద్యార్థినులు, యువతులు, మహిళలు 6303923700కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. షీ టీం సిబ్బంది సురేష్‌తో పాటు భరోసా కో-ఆర్డినేటర్ ఆశ్రిత, ఆస్మా, పాఠశాల హెచ్ఎం లక్ష్మి, స్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

పెద్దపల్లి : పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, కమిటీ సభ్యులు

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 25: ప్రభుత్వ దవాఖానలో రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ దవాఖాను కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఐసీయూ, నోస్ట్ ఆపరేటివ్ వార్డు రెనోవేషన్ పనులను పరిశీలించారు. అనంతరం దవాఖాన నిర్వహణపై అధికారులతో సమీక్ష జరిపారు. గర్భిణులకు మెరుగైన సేవలకు దవాఖానలో ప్రసూతి ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ మంజూరు చేశారు. విద్యుత్ సమస్యలు లేకుండా ప్రత్యేక ఫీడర్‌లైన్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి మెడికల్ కళాశాలకు సంబంధించి సమీక్షించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఇక్కడ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే..

పెద్దపల్లి, సెప్టెంబర్25: తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి పిల్లలదేనని కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. అక్టోబర్1న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 25 నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, సూపరింటెండెంట్ కే రాజయ్య, వయో వృద్ధుల కమిటీ సభ్యులు పీటీ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్24: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేసి, దళితులకు రూ. 12 లక్షలు ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేశ్ కోరారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దళితుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా అంబేద్కర్ అభయ హస్తం ఊసే లేదన్నారు. దళితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు, జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయింపు, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు బొడ్డుల రమేశ్, బండారి సదానందం, శనిగరపు తిరుమల, రమేశ్, ఎర్రల రాజయ్య, మల్లేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కమాన్‌పూర్, సెప్టెంబర్ 25: రాజాపూర్ పాఠశాలలో హెచ్ఎం చొప్పరి తిరుపతి స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి పొంది ముత్తారం జడ్పీ హెచ్ఎస్‌కు బదిలీ అయారు. తిరుపతికి తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్ పాల్గొని చొప్పరి తిరుపతి సేవలను అభినందించారు. పేద విద్యార్థులకు ఇలాంటి సేవలు అందించే వారు అరుదుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మేరుగు రాజమౌళి, ఉపాధ్యాయులు మంద సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, హేమలత, సృజన, లలిత తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

కోల్‌సిటీ, సెప్టెంబర్ 26: నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలోని సీఆర్‌సీ భవనంలో 17వ డివిజన్‌కు చెందిన సంతోషి మాత స్లమ్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు సుహాసిని, దీపిక, రాధిక కలిసి మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మేయర్ అనిల్ కుమార్ బుధవారం ఈ క్యాంటీన్‌ను ప్రారంభించారు. కార్యాలయంలో క్యాంటీన్ నిర్వహణకు ముందకు వచ్చిన ఇందిరా మహిళా శక్తి విజయరాణి సభ్యులను అభినందించారు. కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, నాయకులు పెద్దెల్లి ప్రకాశ్, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఈఈ రామన్, డీఈలు జమీల్, హన్మంతు నాయక్, ఆర్ఐ శంకర్ రావు, మెప్మా టీఎంసీ ఊర్మిళ, సీవోలు శ్వేత, స్వరూప, స్వప్న, సీఎల్ఆర్‌పీ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై సమీక్ష

రామగిరి, సెప్టెంబర్ 25: కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా బుధవారం ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు ఆదేశాలతో అధికారులు మార్కెట్ యార్డు, పార్కు, కార్యాలయాల పరిసరాల్లో పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించారు. సెంటినరీకాలనీలోని మార్కెట్ యార్డు, బస్ స్టేషన్, పార్కు, జీఎం కార్యాలయాలను సందర్శించి పరిశీలించారు. పరిశుభ్రత కోసం రూపొందించిన విధి విధానాలు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రఘుపతి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, పీఎం సుదర్శనం, రాజేంద్రప్రసాద్, డీవైపీఎం శ్రీహరి,అటవీ అధికారి కల్యాణ్, సూపర్‌వైజర్ యాకుబ్‌పాషా ఉన్నారు.

నేడు హుండీ లెక్కింపు

మంథని, సెప్టెంబర్ 25: దేవాదయ, ధర్మాదయ శాఖ పరిధిలో ఉన్న పలు ఆలయాల్లో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహణాధికారి రాజ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

పంచాయతీల్లో 100శాతం పన్ను వసూలు చేయాలి

మంథని, సెప్టెంబర్ 25: అక్టోబర్ ఆఖరు వరకు పంచాయతీల్లో 100శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన డివిజన్ స్థాయి కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ రోజు పంచాయతీల్లో చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి కంపోస్టు ఎరువును తయారీ చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సంబంధిత యాప్ ద్వారా సర్వే నిర్వహించి త్వరగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు సకాలంలో చెల్లించాలన్నారు నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవన్నారు. డీఎల్‌పీవో సతీష్‌కుమార్, ఎంపీడీవో పూర్ణచందర్, అధికారులు రాఘవులు, రేణుక, శేషయ్యసూరి, కిరణ్, ఉమేష్, భాస్కర్‌లు పాల్గొన్నారు.

పరామర్శ

జూలపల్లి, సెప్టెంబర్ 25 : జూలపల్లిలో పలు కుటుంబాలను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ బుధవారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ పొట్టాల మల్లేశం తల్లి మల్లమ్మ, దారవేని మల్లయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటంబాలను ఓదార్చి సానుభూతి తెలిపారు. ఆయన వెంట ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, నాయకులు బండి రాజయ్య, మేర శ్రీనివాస్, పొలగాని సతీశ్, అంకూస్, బొప్పెనపెల్లి మల్లేశం, గుంటి శంకర్, బొప్పెనపెల్లి చంద్రయ్య ఉన్నారు.

అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు పెద్దపలి జిల్లా యువకుడు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్ 25: అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు పెద్దపలి జిల్లా యువకుడు ఎంపికయ్యాడు. అండర్-19 విభాగంలో శ్రీలంకలో ఆడనున్నాడు. కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్లాపూర్ గ్రామానికి చెందిన బాల్త సాహిత్‌కుమార్ హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతూ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. గతంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన క్రికెట్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభ చూపాడు. ఆ యువకుడి ప్రతిభను గుర్తించిన నివియా స్పోర్ట్స్ క్లబ్ (ఎన్ఎస్సీ) క్రికెట్ అకాడమీ హైదరాబాద్ గుర్తించింది. అండర్ -19 విభాగంలో శ్రీలంకలోని కొలంబోలో జరగనున్న ఇంటర్‌నేషనల్ క్రికెట్ పోటీలకు ఎంపిక చేసింది. అక్టోబర్‌లో 20వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీల్లో సాహిత్‌కుమార్ పాల్గొననున్నాడు.

దళితుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి రాజారాం

మంథని, సెప్టెంబర్ 25: దళిత వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బోగె రాజారాం అని, ఆయన జీవితం ఆదర్శనీయమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. మంథనిలో రాజారాం 3వ వర్ధంతిని దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎంపీ వంశీకృష్ణ రాజారాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దళిత వర్గాల కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొని పోరాడి రాజా రాం అండగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. దళిత, అంబేద్కర్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

నోడల్ ఆఫీసర్లకు ఎంఈవోలుగా బాధ్యతలు

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 25 : జిల్లాలోని అన్ని మండలాలకు విద్యాధికారుల(ఎంఈవో)ను నియమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 14 మండలాలకు గతంలో ఐదుగురు ఇన్‌చార్జి ఎంఈవోలుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఒక్కో ఇన్‌చార్జి ఎంఈవోకు నాలుగైదు మండలాల అదనపు బాధ్యతలు అప్పగించి సర్దుబాటు చేశారు. తాజా ఉత్తర్వులతో ప్రతి మండలానికో ఎంఈవో ఉండనున్నారు. ప్రస్తుతం ఆయా మండలాల్లో నోడల్ అధికారులు (ఎంఎన్‌వో)గా ఉన్న సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఓదెలకు వై రమేశ్, పెద్దపల్లి- టీ సురేందర్‌కుమార్, ధర్మారం-పీ ఛాయాదేవి, ఎలిగేడు-ఏ నరేంద్రాచారి, మంథని-డీ లక్ష్మి, సుల్తానాబాద్-ఎ రాజయ్య, జూలపల్లి-కే సరస్వతి, ముత్తారం (మంథని)-ఈ ఓదెలు, అంతర్గాం-కే ఏకాంబర్, కమాన్‌పూర్-ఐ విజయ్‌కుమార్, పాలకుర్తి-టీ విమల, రామగుండం-జీ చంద్రయ్య, రామగిరి-ఏ కొమురయ్య, శ్రీరాంపూర్-ఎస్ మహేశ్‌లను నియమించినట్లు డీఈవో బుధవారం వారు బాధ్యతలు చేపట్టారు. వారిని ఉపాధ్యాయులు సన్మానించారు.

మహిళా కానిస్టేబుల్‌కు డీజీపీ ప్రశంసాపత్రం

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 25: పోలీస్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందిస్తున్న గోదావరిఖని వన్‌టౌన్ మహిళా కానిస్టేబుల్ అయిన రిసెప్షన్ ఆఫీసర్ కొండ వెంకటలక్ష్మికి డీజీపీ డాక్టర్ జితేందర్ బుధవారం ప్రశంసాపత్రం అందించారు. రాష్ట్రస్థాయిలో ప్రశంసాపత్రం అందుకున్న కానిస్టేబుల్‌ను సీపీ శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అభినందించారు.

అకాడ శిక్షణ ప్రారంభం

కత్తిసాముతో శిక్షణను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జ్యోతినగర్, సెప్టెంబర్ 25: ఎన్టీపీసీలోని విశ్వభారతి పాఠశాలలో హనుమాన్ అకాడ ఉచిత శిక్షణను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం ప్రారంభించారు. విజయదశమి రోజున ప్రాచీన కళలను ప్రదర్శించడానికి హనుమాన్ అకాడ వస్తాద్ కంది నాగరాజు చిన్నారులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే కర్రసాము, కత్తిసాము విన్యాసాలను ప్రదర్శించి శిక్షణను ప్రారంభించారు. ఇక్కడ విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, శిక్షణ నిర్వాహకులు కంది నాగరాజు, కంది చంద్రయ్య, కంది ఆంజనేయులు, సాగర్, ముత్యాల సాయిరాం, రణధీర్, కీర్తన్, తదితరులు ఉన్నారు

వ్